# అపోస్తలులకు "యేసు క్రీస్తు నామం" తెలుసా?

*ప్రియ సహోదరుడా! సహోదరీ!*

"నేను రైలు ఎక్కి అమెరికా వెళ్ళి వచ్చాను" అని ఎవరైనా మనతో అంటే అది ఎంత నమ్మశక్యము కానిదో మనం చాలా తేలికగా గుర్తిస్తాము. కాని అపోస్తలులు "యేసునామము" న బాప్తీస్మములు ఇచ్చినారని గాని, "యేసునామము" న దయ్యములను వెళ్ళగొట్టి, అద్భుతములు చేసారని గాని అబద్ధ బోధకులు మనతో చెప్తుంటే మనం వారి మోసమును గుర్తించకపోవడం చాలా విచారకరం.

అపోస్తలులకి తెలుగు భాష తెలుసా? అపోస్తలుల కాలంలో ఇశ్రాయేలు దేశంలోని యెరూషలేములో తెలుగు బైబిలు ఉన్నదా? అసలు క్రొత్తనిబంధన ఎప్పుడు వ్రాయబడినది? ఏ భాషలో దానిని అపోస్తలులు వ్రాసారు అనునది సత్యాన్వేషులు తెలుసుకోవాలి. క్రొత్తనిబంధన హెబ్రీ భాషలో మొదట వ్రాయబడినది. మెస్సీయ చనిపోయాక **A.D** 30 నుండి **A.D** 95 వరకూ క్రొత్తనిబంధన పుస్తకములు వ్రాయబడుచునేయున్నవి. ఇశ్రాయేలు దేశంలో హెబ్రీ మాట్లాడు యూదుల మధ్య పుట్టిన యూదులరాజైన యషువ మెస్సీయ, మరియూ ఆయన శిష్యులు "ధర్మశాస్త్రము - ప్రవక్తల వచనములు" మాత్రమే ప్రామాణిక గ్రంథంగా తీసుకుని బోధలు చేసారు. అప్పటికి క్రొత్తనిబంధన గ్రంథము వ్రాయబడలేదు.

అపోస్తలులు చనిపోయాక అబద్ధ బోధకులు తయారయ్యి క్రొత్తనిబంధన గ్రంథమును గ్రీకులో వ్రాసారని చెపుతూ "యషువ మెస్సీయ" అను ఆయన హెబ్రూ పేరును "ఈసస్ క్రిస్టోస్" గా మార్చి రక్షణ నామమును (అ॥కార్య4:12) పెడదారి పట్టించారు. యషువ మెస్సీయ తన నోటితో హెబ్రీ భాషలో చెప్పిన తన పేరు ఏ బైబిలు తర్జుమాలలోను లేకుండా చేసారు (అ॥కార్య 26:14,15) తరువాత గ్రీకు నుండి అనేక భాషల్లోకి బైబిలును అనువదించి రకరకాలుగా ఆయన పేరును మార్చివేసారు. గ్రీకు నుండి ఇంగ్లీషుకు తర్జుమాచేస్తూ "జీసస్ క్రైస్ట్" గా మార్చారు.

భారతదేశమునకు వ్యాపారరీత్యా వచ్చిన బ్రిటీష్‌వారు ఇంగ్లీషు బైబిలును తెలుగులోకి తర్జుమాచేస్తూ యేసుక్రీస్తుగా మార్చారు. విలియంకేరి అనే ఆంగ్లేయుడు తెలుగు బ్రాహ్మణ పండితుల ద్వారా "యేసుక్రీస్తు" గా ఇంగ్లీషులో ఉన్న "జీసస్ క్రైస్ట్" ను తర్జుమా చేయించాడు. తెలుగు బైబిలు తెలుగు వాళ్ళచేతికి వచ్చింది. **తెలుగు బైబిలు తెలుగు వాళ్ళచేతికి వచ్చేవరకూ యేసుక్రీస్తు అనే పేరు ఎవరికీ తెలియదు అనేది నగ్నసత్యం.**

యేసుక్రీస్తు అనే తెలుగుపేరు ఇంగ్లీషులో జీసస్ క్రైస్ట్ గా ఉంది. జీసస్ క్రైస్ట్ అనే ఇంగ్లీషు పేరు గ్రీకులో ఈసస్ క్రిస్టోస్ గా ఉంది. ఈసస్ క్రిస్టోస్ అనే గ్రీకు పేరు హెబ్రీలో యషువ మెస్సీయ గా ఉంది. గనుక ఆది అపోస్తలులు ఇశ్రాయేలు దేశంలో ఆయనను యషువ మెస్సీయ అని పిలిచారు అని మనకు స్పష్టం అవుతుంది. **గనుక ఆది అపోస్తలులకు యేసుక్రీస్తు అనే నామం తెలియదు. అది తర్జుమాదారుల కల్పన గనుక ఆ నామంలో ఎవ్వరికీ రక్షణ లేదు, ఉండదు. గనుక యేసు నామంలో బాప్తీస్మం పొందిన మీకు గాని, మీ బోధకులకు గాని రక్షణ లేదు.** మాది ఆది అపోస్తలులబోధ, మాది ఆది అపోస్తలుల సమాజం (సత్యసువార్త సమాజం) అంటూ యేసుక్రీస్తు నామంలో బాప్తీస్మములు ఇస్తూ యేసు నామమును ప్రకటించువారు అబద్ధ బోధకులై యున్నారు.

వీరు దొంగ అపోస్తలులును మోసగాండ్రైన పనివారైయున్నారు (2కొరింధి 11:13-15). గనుక ఇట్టి మోసగాండ్రనుండి వేరై మారుమనస్సు పొంది, మీ రక్షణ నిమిత్తమై ఆది అపోస్తలుల బోధయైన యషువ మెస్సీయ నామమున బాప్తీస్మము పొంది సత్యమైన మార్గములో పయనించి పరలోకరాజ్య వారసులుకండి.

యేసునామపు అబద్దబోధకులు బ్రన్‌హామ్‌ని అడ్డుపెట్టుకుని చేసే మోసం కూడా మీరే చూడండి. బ్రన్‌హామ్ ఎక్కడ ఆది అపోస్తలుల బోధ చేసాడో మీరే చెప్పండి.

| **అపోస్తలుడైన సౌలు** | **అబద్ధ బోధకుడైన బ్రన్‌హామ్** |
|---|---|
| 1. యషువ మెస్సీయ నామమున బాప్తీస్మము ఇచ్చెను అ॥కార్య19:3-5 | జీసస్ క్రైస్ట్ నామంలో బాప్తీస్మం ఇచ్చాడు. |
| 2. సబ్బాతును పాటించాడు అ॥కార్య17:2 | ఆదివారం ఆరాధన చేసాడు |
| 3. యషువ మెస్సీయ నామమున దయ్యములను వెళ్ళగొట్టాడు అ॥కార్య16:18 | జీసస్ క్రైస్ట్ నామములో అద్భుతాలు చేసాడు. (ద్వితి 13:1-11) |
| 4. పస్కా, పెంతెకోస్తు,పర్ణశాలల పండుగలు ఆచరించాడు అ॥కార్య18:21, 20:6,16 | ఇవి ఈయన గార్కి అసలు తెలియనే తెలియవు. ఆచరించిన దాఖలాలులేవు |
| 5. పస్కా రోజునే యషువ మెస్సీయ రాత్రి భోజనం చేసాడు 1కొరింధీ11:23-31 | ఎప్పుడుబడితే అప్పుడు రొట్టె ద్రాక్షారసం తీసుకునే వాడు |
| 6. పరిశుద్ధ నామములో పత్రికలు వ్రాసాడు (క్రొత్తనిబంధన) | అపరిశుద్ధ నామంలో ఇతని పుస్తకములు ప్రింట్ చేయబడుచున్నవి. |
| 7. అన్ని సంఘకాలములలో ఈయన పత్రికలే చదవబడుచున్నవి | ఈ తరములో కొంతమంది పిచ్చివాళ్ళకు తప్ప గతించిన తరములలో ఇతని పత్రికలు లేవు. |
| 8. హతసాక్షిగా చనిపోయెను | కారు ప్రమాదంలో చనిపోయెను. |

**గనుక ప్రియ పాఠకులారా! బ్రన్‌హామ్ పుస్తకాలను పరిచయం చేస్తూ, బ్రన్‌హామ్ బోధలు చేస్తూ మిమ్మును మోసగించుచున్న యేసునామం వారు సాతాను సేవకులై యున్నారు.**

మేము వ్రాసిన ఈ విషయములు సత్యము కాదని వాక్య విషయంలో రోషం గలవారెవరైనా వుంటే, ముఖ్యంగా యేసునామంవారుగాని, సత్య సువార్త సమాజములని పేరు పెట్టుకున్నవారు గాని, మరెవరైనా నిరూపించగలిగితే రూ. **10,000/-** (అక్షరాలా పదివేల రూపాయలు) బహుమతి ఇస్తాం. నిరూపించండి. మీరు చెప్పేది సత్యమైతే మమ్ములను వాక్యం ద్వారా ఓడించండి.

**వివరములకు :**

**9908831613, 9849385038**